# శ్రీ జనార్ధనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్ట్ (రి)

ఇ.నెం. 1-6-1/2/6,

చైతన్యపురి, హైదరాబాద్ - 500060.

☎: 9490513438, 9849011009

email: sjssstrust@gmail.com

www.sjssstrust.org




## బ్రాహ్మణ వటువులకు సంధ్యావందనాది సత్కర్మానుష్ఠాన శిక్షణకై

**16-05-2024 నుండి 26-05-2024 వరకు**

# 12 వ వేసవి శిక్షణా శిబిరము

ఆస్తికమహాశయులకు విజ్ఞప్తి

బ్రాహ్మణ బాలురకు సకాలమున ఉపనయనము జరిగి - వారు స్వధర్మానుష్ఠానపరులు అగుట వారికి, వారి కుటుంబములకే కాక లోకమునకు అంతటికినీ శుభకరము. కాలమాన పరిస్థితులలో ఇది చాలా కష్టముగా ఉన్నది. సకాలమున ఉపనయనము అయిన వారికి కూడా సంధ్యావందనాది కనీస ధర్మానుష్ఠానమును గరపుట మనలో చాలా మందికి సాధ్యమగుట లేదు.

**గాయత్రీమాత్రసారోఽపి న చ దుర్బ్రాహ్మణో భవేత్**

బ్రాహ్మణులందరు కనీసము సంధ్యావందనము, గాయత్రీ జపమును మానకుండా చేయుచుండవలెనని మహర్షుల ఉపదేశము. కనుక ఉపనయనము అయిన బ్రాహ్మణ వటువులకు సంధ్యావందనాది సత్కర్మల యందు అవగాహన కల్గించుటకు, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణముగా ఈ సంవత్సరము కూడా వేసవి శిక్షణ శిబిరము ఏర్పాటు చేయవలెనని - భగవత్ప్రేరణతో **శ్రీ జనార్ధనానంద సరస్వతీ స్వామి సంస్కృతి ట్రస్టు** వారు సంకల్పించినారు.

ఈ కార్యక్రమము **హైదరాబాదులోని కుంట్లూరులో** గల **శ్రీ వేదవ్యాస పాఠశాల** ప్రాంగణములో నిర్వహించుటకు ఏర్పాటు అయినది. కాగా, వేదాధ్యయన, అధ్యాపకత్వాలను తపస్సుగా ఆచరించి, రక్షించుట ద్వారా మన వైదిక సంస్కృతిని పునరుద్ధరించుకొనుట, కాపాడుకొనుట మరియు అభివృద్ధి చేసుకొనుటలో **శ్రీ వేదవ్యాస పాఠశాల ట్రస్ట్** ఎంతో కృషి చేస్తూ **విద్యార్థులను ఉత్తమ విద్వాంసులుగా** తీర్చిదిద్దుతున్న విషయము కూడా అందరకూ విదితమే.

ఈరకంగా వేదాధ్యయన, అధ్యాపన తపస్సులు నిర్విరామంగా కొనసాగుచున్న ఈ పవిత్ర ప్రాంగణములో ఈ శిక్షణా శిబిరమును నిర్వహించుటకొనుటకు **శ్రీ వేదవ్యాస పాఠశాల ట్రస్ట్ కార్యవర్గము** వారు హృదయ పూర్వకముగ సహకరించుటకు పూనుకొని యున్నారు. వారందరకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఆస్తికులందరు దీనికి సర్వవిధములుగ సహకరించి, ఉపనయనము అయిన మీ చిరంజీవులను ఈ శిక్షణకు పంపి ఈ ప్రయత్నమును జయప్రదము చేయగలరని ప్రార్థన. ఈ శిక్షణ **కృష్ణయజుర్వేద తైత్తిరీయ శాఖీయులకు** మాత్రమే ఏర్పాటు చేయడమైనది. మున్ముందు తదితర శాఖలకు కూడ విస్తరించవలెనని ప్రయత్నము.

ప్రస్తుతము ఈ శిబిరమున 40 మందికి తగిన ఏర్పాట్లు ఉన్నవి. కనుక ఆసక్తి గలవారు ముందుగా తమ చిరంజీవుల పేర్లను (14 సంవత్సరములలో లోపు వయసు గల వారిని మాత్రమే) నమోదు చేయించుకోగలరు.

వటువులను 15-05-2024 బుధవారము నాటి సాయంకాలము గం ॥ 03:00 నకే శిబిరమునకు తీసుకొనిరాగలరు. శిక్షణ 16-05-2024 గురువారము ప్రాతఃకాలము నుండి ప్రారంభము అగును.

ఇందుచేరిన వటువులు ఈ 11 రోజులు ఇచటనే ఉండవలెను. **ఉచిత నివాస భోజన సౌకర్యము ఏర్పాటు అయినది.** శిక్షణ వివరములు ప్రక్కపుటలో ఉన్నవి.

**విద్యార్థులు, వారల తల్లిదండ్రులు కూడా ట్రస్ట్ వారి నియమములకు అనుగుణంగా సహకరించగలరు.**

**26-05-2024 ఆదివారము నాడు ప 08:00 నుండి శిబిరములో పాల్గొన్న విద్యార్థులకు పరీక్షలు, ప 11:00 నుండి సమాపనోత్సవ సభ, జయపత్రికల ప్రదాన కార్యక్రమములు, ప్రసాద వితరణ ఉండును. ఈ సభకు ఆస్తిక మహాశయులు అందరు సకాలమునకే విచ్చేసి కార్యక్రమమును జయప్రదము చేయ ప్రార్థన. అలాగే, నిరపేక్షముగా జరుగనున్న ఈ శిక్షణా కార్యక్రమమునకు వదాన్యులు పూనుకొని తగు సహాయ సహకారములు కూడా అందించ వలసినదిగా ప్రార్థిస్తున్నాము.**

## సూచన

**ఆసక్తి గల వారు విద్యార్థుల అభ్యర్థన పత్రములను ఆన్‌లైన్‌లో www.sjssstrust.org అడ్రసునకు 10-05-2024 లోగా పంపగలరు. ఆ తరువాత వచ్చునవి అంగీకరింపబడవు.**

# శిక్షణా తరగతుల దైనందిన కార్యక్రమములు

| | |
|---|---|
| 05:00 నుండి 06:00 | కాలకృత్యములు తీర్చుకొనుట, ప్రాతస్స్మరణ, స్నానము |
| 06:00 నుండి 07:00 | ప్రాత స్సంధ్యావందనము (అనుష్ఠానం) |
| 07:00 నుండి 07:30 | ప్రాతరగ్నికార్యము |
| 07:30 నుండి 08:00 | యోగాసనములు |
| 08:00 నుండి 08:30 | ఉపాహారము |
| 08:30 నుండి 12:00 | సంధ్యావందనము, బోధనాంశములు (పాఠము) |
| 12:00 నుండి 02:00 | మాధ్యాహ్నిక సంధ్యావందనము (అనుష్ఠానం), భోజనము, విరామము |
| 02:00 నుండి 04:00 | సంస్కృత భాషా శిక్షణ మరియు తదితరములు |
| 04:00 నుండి 05:00 | బోధనాంశములు (పాఠము) |
| 05:00 నుండి 06:00 | అల్పాహారము, విరామము |
| 06:00 నుండి 07:00 | సాయం సంధ్యావందనము (అనుష్ఠానం) |
| 07:00 నుండి 08:00 | **"అద్వైతసిద్ధి రత్నాకర" "భాగవత వ్యాఖ్యాన వాచస్పతి" బ్రహ్మశ్రీ డా॥ మద్దులపల్లి దత్తాత్రేయ శాస్త్రి గారిచే** సద్విషయ ప్రసంగములు |
| 08:00 నుండి 08:30 | సాయమగ్నికార్యము |
| 08:30 నుండి 09:30 | భోజనము, పరుండబోవునప్పుడు పఠించవలసిన శ్లోకములు. |

## విద్యార్థులు తెచ్చుకొనవవలసినవి

1. రెండు అంగ వస్త్రములు (తుండ్లు)
2. మూడు తెల్లని లుంగీలు, డ్రాయర్లు
3. రెండు పట్టు పంచలు
4. రెండు దుప్పట్లు
5. పంచపాత్ర, ఉద్ధరిణి, హరివాణము (పళ్ళెము), విభూతి, కుంకుమ

**సెల్ ఫోన్లు తెచ్చుకోకూడదు.**

## గమనిక

ఈ దైనందిన కార్యక్రమములలో పాఠములు జరుగుచున్న సమయములలో ఆసక్తి గల అర్హులగు ఇతరులు కూడా పాల్గొని ఆ పాఠములను అధ్యయనము చేయవచ్చును. అలాగే బోధనాంశములు జరుగు సమయములలో కూడా పాల్గొని శ్రవణం చేయవచ్చును.

# బోధనాంశములు

1) మనుష్యజన్మ యొక్క విశేషము - ప్రయోజనము.
2) ఉపనయనము అంటే ఏమిటి? దాని ప్రయోజనము.
3) ప్రాతఃకాలములో ఆచరించవలసిన విధులు.
4) స్నాన ప్రాముఖ్యత, స్నాన మంత్రములు, సంకల్పము.
5) సంధ్యావందనము ఎందుకు చేయాలి ? ప్రయోజనము ఏమిటి ?
6) సంధ్యావందనములో ముఖ్యమైన విభాగములు - వాటి వివరణ.
7) యోగాసనముల ప్రాముఖ్యత, ఆహారనియమములు.
8) ఆహారము తీసుకునేటప్పుడు పఠించవలసిన మంత్రములు, శ్లోకములు.
9) ఆహార విహార నియములు.
10) రామాయణ, మహాభారత కథలు.
11) యజ్ఞోపవీతము ఆవశ్యకత, యజ్ఞోపవీత ధారణవిధి.
12) అగ్నికార్యము, పూజావిధి, స్తోత్రములు.

## -: కార్యక్రమ స్థలము :-

**శ్రీ వేదవ్యాస పాఠశాల**

ప్లాట్ నెం.69, 70, నవోదయ ఎన్క్లేవ్,
కుంట్లూరు, (నాగోలు నుండి గౌరెల్లి -
ఘటకేసర్ కు వెళ్ళే రోడ్డు)
హైదరాబాద్ - 501 505.
https://goo.gl/maps/sgGkm9vuJvM2

## -: మరిన్ని వివరములకు :-

9849011009, 9704706667
9849983957, 9849658030
9908884411, 8008391458
8885055398, 9966019245

www.sjssstrust.org,
email: sjssstrust@gmail.com

విరాళములను పంపు దాతలు చెక్కు / డ్రాఫ్ట్ ద్వారా గాని S.J.S.S.S.TRUST పేరున 1వ పేజీలో గల అడ్రస్సునకు పంపి, వాటి వివరములను sjssstrust@gmail.com కు తెలయజేసి. రశీదును పొందగలరు. నగదు రూపములో విరాళములను ఇచ్చు వారు రశీదును తప్పక తీసుకొనగలరు. ఈ సంస్థ ఆదాయపు పన్ను సెక్షన్ 80జి క్రింద నమోదు అయి ఉన్నది. కావున భూరిగా విరాళములను ఇచ్చు దాతలు ఆదాయపు పన్ను మినహాయింపును వినియోగించుకోగలరు.

బ్యాంకు వివరములు : S J S S S TRUST,
SB A/c No. 52340100002126 of Bank Of Baroda,
Uppal Branch, IFSC Code : BARB0UPPALX
(Pls read it as BARB ZERO UPPALX)